# అక్కచెల్లెమ్మలకు ఆసరా





ఎన్పీకుంట: డ్వాక్రా మహిళలకు ఆసరా మెగా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి, పుట్టపర్తి టౌన్: సీఎం జగన్ చిత్రపటానికి మహిళల క్షీరాభిషేకం, తాడిమర్రి మండలం దాడితోటలో ఆసరా సంబరాలు..

• ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

**ఎన్పీకుంట:** మహిళాభ్యున్నతి సీఎం జగనన్నతోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మూడో విడత వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళల సంక్షేమానికి వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సంక్షేమ పథకాల అమలులో మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక ప్రగతి సాధించాలని సూచించారు. అబద్ధపు హామీలతో 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రుణాలు మాఫీ చేయకుండా రైతులను, అక్కచెల్లెమ్మలను దారుణంగా మోసం చేశారన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పే మాటలను నమ్మొద్దని సూచించారు. రాష్ట్రంలో ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని మరోమారు కుట్రలకు తెరదీస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు రాజకీయాల్లో విశ్వసనీయతను పక్కనపెట్టి రాజకీయాలు చేశారని, దాని మూలంగా రాజకీయ నాయకులు ఇచ్చే హామీలను ప్రజలు నమ్మలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్రెడ్డి అధికారం చేపట్టిన తరువాత ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని కొనియాడారు. 98 శాతానికి పైగా హామీలను అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రికి మాత్రమే దక్కుతుందన్నారు. కరోనా కష్ట సమయంలో కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి హామీని నెరవేర్చారని గుర్తు చేశారు. నవరత్నాల్లోని పథకాలను అమలు చేస్తూ ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి పథకాల నిధులను జమ చేస్తున్నారని తెలిపారు. అందరికీ మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. అనంతరం తిమ్మమాంబ మండల సమాఖ్య ద్వారా మండలంలోని 454 పొదుపు సంఘాల్లోని 4,548 మంది మహిళలకు మూడో విడత వైఎస్సార్ ఆసరా ద్వారా రూ.3,61,84,315 మెగా చెక్కును అందజేశారు. డ్వాక్రా మహిళలు ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటి రాము, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, సర్పంచ్ అంజినమ్మ, బీసీ నేత బాలకృష్ణనాయుడు, ఎంపీటీసీలు కొత్తరంగారెడ్డి, తిమ్మారెడ్డి, సరస్వతి, కో–ఆప్షన్ సభ్యులు సుబహాన్, సర్పంచులు దిల్షాద్, నాగమునీశ్వర నాయుడు, విష్ణుమూర్తి, పార్టీ సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి, ఎంపీడీఓ ఆదినారాయణ, తహసీల్దార్ రవినాయక్, ఏపీఎం రమణప్ప, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, గ్రామ కన్వీనర్లు వెంకటేశ్వర్లు, సామిరెడ్డి, రామకృష్ణ, మైనార్టీ నాయకులు షామీర్ బాషా, అస్లాం, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవయ్య, వాటర్షెడ్ చైర్మెన్లు బయారెడ్డి, ఓబుళరెడ్డి, ఆదినారాయణరెడ్డి, నాయకులు తిరుమల నాయుడు, గోవిందు నాయక్, ఈశ్వర్ నాయక్, హనుమంతు రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, వెంకటరామిరెడ్డి, టీసీ సెల్ కన్వీనర్ ఆదెప్ప నాయుడు, యూత్ కన్వీనర్ వేణుగోపాల్యాదవ్ పాల్గొన్నారు.

**ఘనంగా వైఎస్సార్ ఆసరా ఉత్సవాలు**

**తాడిమర్రి:** మండలంలోని దాడితోట, పెద్దకోట్ల గ్రామాల్లో శుక్రవారం వైఎస్సార్ క్రాంతి పథకం అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు వైఎస్సార్ ఆసరా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఏపీఎం సాంబశివుడు అధ్యక్షతన వైఎస్సార్సీపీ నాయకుడు వైటీ చంద్రశేఖర్రెడ్డి, ఉప సర్పంచ్ హరినాథ్రెడ్డి, రామన్న తదితరులు డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సీఎం జగనన్న మూడేళ్ల పాటుగా వైఎస్సార్ ఆసరా సొమ్ము అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీసీలు గంగాధర్, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

**మహిళా పక్షపాతి సీఎం జగన్**

**పుట్టపర్తి టౌన్:** ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి పేర్కొన్నారు. వైఎస్సార్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని 4వ సచివాలయం పరిధిలో 7, 8 వార్డులు గుట్ట ఏరియా డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. మహిళలు సీఎం జగన్ మోహన్రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి జై జగన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. మహిళలను లక్షాధికారులను చేసేలా ముఖ్యమంత్రి జగన్ మోహన్రెడ్డి రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తున్నారని వెల్లడించారు. మున్సిపాలిటీలో 482 పొదుపు సంఘాలకు మూడో విడత వైఎస్సార్ ఆసరాలో రూ.3.73 కోట్లు విడుదల చేశారన్నారు. అక్క చెల్లెమ్మలకు పాదయాత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని కొనియాడారు. గతంలో చంద్రబాబు మహిళా సంఘాలకు డ్వాక్రా రుణాలు మంజూరు చేస్తామని మోసం చేశారన్నారు. పసుపు, కుంకుమ పథకం ద్వారా ఓట్లు దండుకోవాలని చూశారన్నారు. సీఎం జగన్ మోహన్రెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్రెడ్డిని మరొకసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం రమాదేవి, జిల్లా మెప్మా అధ్యక్షురాలు సాయిలీల, నెడ్ క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, వైస్ చైర్మన్ తిప్పన్న, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్ చెరువు భాస్కర్రెడ్డి, లక్ష్మీపతిరావు, సాయిగీత, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.



ఎన్పీకుంట: ఆసరా సంబరాలకు హాజరైన మహిళలు

## మండల అగ్రిబోర్డు చైర్మన్ ప్రమాణ స్వీకారం

**పుట్టపర్తి అర్బన్:** స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం పుట్టపర్తి మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్గా జగరాజుపల్లి సూర్యనారాయణ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. గతంలో పని చేస్తున్న మహేష్ కుమార్రెడ్డి ఉద్యోగరీత్యా అమెరికాలో స్థిరపడటంతో ఇటీవల మండల అగ్రీ బోర్డు చైర్మన్గా సూర్యనారాయణరెడ్డిని నియమించారు. దీంతో ఏఓ వెంకటబ్రహ్మం సూర్యనారాయణరెడ్డితో ప్రమాణం చేయించి, బాధ్యతలు అప్పజెప్పారు. ఈ సందర్భంగా సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు ప్రతి రైతుకూ చేరేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అనంతరం ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీనరసమ్మ, వైస్ ఎంపీపీలు హనుమంతరెడ్డి, రంగన్న, కో–ఆప్షన్ సభ్యుడు మాబుసాబ్, మెప్మా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల, డీసీసీబీ డైరెక్టర్ ఈశ్వరరెడ్డి, మండల కన్వీనర్ నరసారెడ్డి, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ మెంబర్లు, నాయకులు సూర్యనారాయణరెడ్డిని సన్మానించారు.



సూర్యనారాయణరెడ్డిని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

## ఓవర్హెడ్ ట్యాంకుల ఏర్పాటుకు చర్యలు

**పుట్టపర్తి అర్బన్:** మండలంలోని పలు గ్రామాల్లో రూ.కోటితో ఓవర్హెడ్ ట్యాంకుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సోమశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ ఏవీ రమణారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. చేపట్టబోయే అభివృద్ధి పనులు, ప్రజారోగ్యం కోసం తీసుకునే చర్యలను వెల్లడించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కడైనా మోటర్లు కాలిపోయి ఉంటే మరమ్మతులు చేయించాలన్నారు. జల్జీవన్ మిషన్ నిధులతో మండలంలోని ఇరగరాజుపల్లిలో రూ.36 లక్షలు, రాచువారిపల్లిలో రూ.36 లక్షలు, పెడపల్లిలో రూ.28 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బత్తలపల్లిలో వాటర్ పైప్లైను కోసం రూ.8.5 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. గ్రామ సచివాలయాలకు మంజూరైన ఫాగింగ్ మిషన్లు తీసుకెళ్లాలని సూచించారు. ఏప్రిల్ 14న సామూహిక గృహ ప్రవేశాల కోసం హౌసింగ్ నిర్మాణాలు పూర్తి చేస్తామని ఏఈ గౌస్ మహమ్మద్ పేర్కొన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి డాక్టర్ నాగరాజునాయక్ పేర్కొన్నారు. తీవ్ర జ్వరం, కళ్లు తిరగడం, తలనొప్పి అధికంగా ఉంటే వెంటనే సచివాలయ ఏఎన్ఎంలు, ఆరోగ్య కేంద్రాల్లో సంప్రదించి వైద్య సేవలు పొందాలన్నారు. పది పరీక్షల కోసం పుట్టపర్తిలో నాలుగు కేంద్రాలు సిద్ధం చేశామని ఎంఈఓ వెంకటరమణ నాయక్ పేర్కొన్నారు. మండలంలో 760 మంది పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ లక్ష్మీనరసయ్య, వైస్ ఎంపీపీలు హనుమంతరెడ్డి, రంగన్న, కో–ఆప్షన్ సభ్యులు మాబుసాబ్, ఎంపీటీసీలు సరస్వతీబాయి, కుల్లాయప్ప, శాంతమ్మ సర్పంచులు కుల్లాయిరెడ్డి, వెంకటేషు, భారతమ్మ, కామాక్షమ్మ, లీలావతి, ఎంపీడీఓ అశోక్ కుమార్రెడ్డి, డీటీ నరసింహులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులపై చర్చిస్తున్న దృశ్యం

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



తనకల్లు: పోషణ పక్వాడా కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలు

**తనకల్లు:** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రభావతమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నారేవాండ్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోషక విలువలు కలిగిన ఆహారాన్ని చిన్నారులు, కిషోర బాలికలు, గర్భిణులు, బాలింతలు క్రమంగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహన్ని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహాన్ని అర్హులకు పంపిణీ చేయాలన్నారు. అనంతరం స్థానికంగా లభించే పదార్థాలతో అంగన్వాడీ కేంద్రంలో వంటల పోటీలను ఏర్పాటు చేశారు.

**ఎన్పీకుంట:** పోషణ పక్వాడాతో అందరికీ సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐసీడీఎస్ ఇన్చార్జ్ సూపర్వైజర్ నరసమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని పెడబల్లి, ఎదురుదోన అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం పోషణ పక్వాడాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. గర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. చిరుధాన్యాల ప్రత్యేకతను, వాటి వలన కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రజియా, లక్ష్మీదేవి, కరుణమ్మ, తులసి పాల్గొన్నారు.

**తలుపుల:** చిరుధాన్యాలతో ఆరోగ్యం బాగుంటుందని సీడీపీఓ రాధిక, ఎంపీడీఓ రామానాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. చిరుధాన్యాల ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్రాముడు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

**ధర్మవరం అర్బన్:** పట్టణంలోని యాదవవీధిలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిరుధాన్యాలు, చిరుధాన్యాలతో తయారు చేసిన వంటలను ప్రదర్శించారు. సీడీపీఓ లక్ష్మి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని అప్పుడే ఎలాంటి జబ్బులు రాకుండా ఉంటాయని వివరించారు.కార్యక్రమంలో సూపర్వైజర్ మణిమాల పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ నూతన కమిటీల ఎంపిక



కదిరి టౌన్: మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లోకేశ్వర్రెడ్డి



ధర్మవరం అర్బన్: ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

**కదిరి టౌన్:** స్థానిక కోర్టు ఆవరణలో శుక్రవారం బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లింగాల లోకేశ్వర్రెడ్డి మూడోసారి ఘన విజయం సాధించారు. వైస్ ప్రెసిడెంట్గా ఎస్ఎమ్డీ ఫైజుల్లా, జనరల్ సెక్రటరీగా కాయల రమేష్నాయుడు, సెక్రటరీగా ముల్ల ప్రభాకర్రెడ్డి, లైబ్రేరియన్గా శశికాంత్, ట్రెజరర్గా ఛత్రేనాయక్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**ధర్మవరం అర్బన్:** ధర్మవరం బార్ అసోసియేషన్ నూతన కమిటీని సీనియర్, జూనియర్ న్యాయవాదులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎంపీ సుబ్బారావు, ఉపాధ్యక్షుడిగా కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా విజయ రాఘవేంద్ర, సహాయ కార్యదర్శిగా బాల సుందరి, లైబ్రరీ కార్యదర్శిగా వెంకట్రామిరెడ్డి, కోశాధికారిగా బిల్లే రవిని ఎన్నుకున్నారు.

### ఘనంగా కుంభాభిషేకం

**ధర్మవరం అర్బన్:** పట్టణంలోని కోదండరామ స్వామి ఆలయంలో శుక్రవారం కుంభాభిషేకం నిర్వహించారు. ఈ పూజల్లో మున్సిపల్ చైర్పర్సన్ లింగం నిర్మల, కౌన్సిలర్ రంగస్వామి, మాజీ కౌన్సిలర్ ఉడుముల రామచంద్ర పాల్గొన్నారు. సీతారాముల విగ్రహాలు, ఆలయం పైభాగాన ఉన్న కలశానికి పూజలు చేశారు.

## ఉల్లాసంగా వన మహోత్సవం



కొబ్బరి కాయలు విసిరే ఆట ఆడుతున్న యువకులు

**ధర్మవరం రూరల్:** మండల పరిధిలోని తిప్పేపల్లి గ్రామంలో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శ్రీరామనవమి తరువాత వనమహోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రజలు వేకువజామున వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి పిండి వంటలు చేసుకుని ఆరగించారు. యువకులు కొబ్బరి కాయలు విసిరే ఆటలు, రాతి దూలం లాగుడు పోటీలు, తదితర వాటిని ఉల్లాసంగా నిర్వహించారు. యువతులు, మహిళలు, చిన్నారులు ఉయ్యాలలు, కోలాటం ఆటలతో సంతోషంగా గడిపారు. సాయంత్రం నగర సంకీర్తనలతో గ్రామంలోకి ప్రవేశించారు.

**గుమ్మల్లకుంట గ్రామంలో..**

**బత్తలపల్లి:** మండలంలోని గుమ్మల్లకుంట గ్రామంలో శుక్రవారం గ్రామస్తులు వనభోజనాలకు వెళ్లారు. శ్రీరామనవమి పండుగ అనంతరం మరుసటి దినం వనభోజనాలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. గ్రామంలో ప్రతి ఒక్కరూ చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా ఇళ్లకు తాళాలు వేసి గ్రామంలోని వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి చెట్ల కిందనే రోజంతా గడిపారు. బావుల వద్ద పూజలు నిర్వహించారు. అక్కడే వంటలు చేసుకుని విందు ఆరగించారు. సాయంత్రం అందరూ గ్రామంలో ఏర్పాటు చేసిన తోరణం కింద ఇళ్లకు చేరుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సచివాలయాల కన్వీనర్ జయరామిరెడ్డి, చిన్న శివారెడ్డి, కుళ్లాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సేవాభావంతో పని చేస్తేనే గుర్తింపు



లైన్మెన్ కిష్టప్ప దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**ఓడీ చెరువు:** ప్రభుత్వ ఉద్యోగులు సేవాభావంతో పని చేస్తేనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో జూనియర్ లైన్మెన్గా విధులు నిర్వర్తిస్తున్న ఎం.కిష్టప్ప శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన డీఈ మోసెస్, జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. కిష్టప్ప సుమారు 35 సంవత్సరాల పాటు లైన్మెన్గా పని చేశారన్నారు. అనంతరం లైన్మెన్ దంపతులను పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఏడీఈ ఓబులేసు, ఏఈ రామసురారెడ్డి, చిన్నికృష్ణ, వైఎస్సార్సీపీ టౌన్ కన్వీనర్ కొళ్ల కృష్ణారెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు మండల చైర్మన్ లక్ష్మీరెడ్డి, సర్పంచ్ వెంకటరమణ, నాయకులు గోవర్ధన్రెడ్డి, ప్రభాకర్నాయుడు, గొల్లపల్లి వెంకటరెడ్డి, మధు, లైన్ ఇన్స్పెక్టర్లు నరసింహులు, సోముశేఖర్ పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### వారాంతపు సంత వేలం

**అమడగూరు:** మండల కేంద్రంలో శుక్రవారం వారాంతపు సంతకు పంచాయతీ అధికారులు వేలం నిర్వహించారు. గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన వేలం పాటలో అమడగూరుకు చెందిన ఖాజాపీర్ రూ.35 వేలకు సంతను దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నసీమా, కార్యదర్శి చంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### నేటి నుంచి బోసు ముత్తాత స్వామి జాతర



అలంకరణలో బోసు ముత్తాత స్వామి సమాధి

**తలుపుల:** మండలంలోని సిద్దుగూరిపల్లి గ్రామం సమీపంలో వెలిసిన బోసు ముత్తాత స్వామి జాతర శనివారం నుంచి 4వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు పూజారి నరసింహారెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం 7 గంటలకు స్వామి కొండపై దీపాలు వెలిగించుట, గొడుగుల ఊరేగింపు తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. 2వ తేదీన సత్యమ్మ గుడి వద్ద బోనాలు, కొమ్మగూడు కార్యక్రమం, 3వ తేదీ సాయంత్రం ఎద్దుల బండ్ల ప్రదక్షిణ, 4వ తేదీ తెల్లవారుజామున అగ్గిసేవా కార్యక్రమం, తిరునాల నిర్వహిస్తామని పేర్కొన్నారు.

### 3న 'వైఎస్సార్ పింఛన్ కానుక' పంపిణీ

**బత్తలపల్లి:** ప్రతి నెలా 1వ తేదీన పంపిణీ చేస్తున్న వైఎస్సార్ పింఛన్ కానుకను ఈనెల మాత్రం 3వ తేదీ నుంచి పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీఓ సాయిమనోహర్ శుక్రవారం తెలిపారు. ఈనెల 1వ తేదీన ఆర్బీఐ సెలవు, 2వ తేదీ ఆదివారం కావడంతో రెండు రోజుల పాటు బ్యాంకులు పని చేయవన్నారు. తద్వారా బ్యాంకుల నుంచి నగదు డ్రా చేయడానికి అవకాశం లేదన్నారు. 3వ తేదీన బ్యాంకుల నుంచి నగదు తీసుకున్న తరువాత లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తామన్నారు. పింఛన్దారులు ఈ మార్పును గమనించాలని సూచించారు.

### భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ

**అమడగూరు:** అమ్మా చదువుల తల్లీ.. కరుణించమ్మా అంటూ విద్యార్థులు వేడుకున్నారు. శుక్రవారం గుండువారిపల్లి సమీపంలోని కస్తూర్బా పాఠశాలలో సరస్వతీ పూజ నిర్వహించారు. విద్యార్థులు సరస్వతీ దేవి చిత్రపటాన్ని కొలువుదీర్చి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి అంబిక పాల్గొన్నారు.


### ప్రాణాంతక వ్యాధులపై అప్రమత్తత అవసరం



10వ వార్డులో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

**పుట్టపర్తి టౌన్:** మలేరియా, డెంగ్యూ లాంటి ప్రాణాంతక వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ కుళ్లాయప్ప నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 10వ వార్డు గోకులంలో వైద్య సిబ్బంది పర్యటించారు. సీజనల్ వ్యాధులు, వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీటి నిల్వల వల్ల దోమలు ఉత్పత్తి అవుతాయన్నారు. ప్రతి శుక్రవారం ఇంట్లో తొట్టెలు శుభ్రం చేసుకుని, డ్రై డేగా పాటించాలన్నారు. దోమ తెరలు వాడాలని, వేపాకు పొగ వేసుకొని దోమలు నివారించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎం లక్ష్మీనాయక్, సీహెచ్ఓ నగేష్, సూపర్వైజర్లు రమణయ్య, నాగరత్నమ్మ, సిబ్బంది లలితకుమారి, సుభాషిణి పాల్గొన్నారు.

### ఆధార్ అప్డేట్ చేయించాలి



క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్న ఐసీడీఎస్ పీడీ లక్ష్మీకుమారి

**ముదిగుబ్బ:** స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అంగన్వాడీ కేంద్రాలకు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీకుమారి శుక్రవారం క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు..గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. అలాగే ఆరు సంవత్సరాల్లోపు వయస్సు గల పిల్లల ఆధార్ కార్డులను అప్డేట్ చేయించాలన్నారు. ఎవరైనా అంగన్వాడీ సెంటర్లకు తాళాలు వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డీఎల్డీఓ శివారెడ్డి, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఫౌండేషన్ బ్రాంచ్ మేనేజర్ సుబ్రత్ కుమార్, బత్తలపల్లి, పుట్టపర్తి సీడీపీఓలు సరస్వతి, గాయత్రి, ఫౌండేషన్ జిల్లా కో–ఆర్డినేటర్ కొండప్ప పాల్గొన్నారు.

### అనారోగ్యంతో వైఎస్సార్సీపీ నాయకుడి మృతి

**పుట్టపర్తి టౌన్:** ఎనుములపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు రామిరెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్రెడ్డి గెలుపునకు రామిరెడ్డి కృషి చేశారు.

### సివిల్ రైట్స్ డే

**కదిరి టౌన్:** మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ల ఎస్సీ కాలనీలో శుక్రవారం పోలీస్, రెవెన్యూ, ఎంపీడీఓ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను సీఐ తమ్మిశెట్టి మధు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలను బాగా చదివించి, ప్రయోజకులను చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ పిల్లలకు సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అవుల స్వామి, ఎస్ఐ ఇసాక్ పాల్గొన్నారు.

### చలివేంద్రం ఏర్పాటు

**ధర్మవరం:** రేగాటిపల్లి, డీఎల్ఆర్ కాలనీకి వెళ్లే ప్రజల దాహార్తి తీర్చేందుకు పట్టణంలోని 29వ వార్డు భైరవస్వామి ఆలయం వద్ద శుక్రవారం కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత, వైఎస్సార్సీపీ వార్డు ఇన్చార్జ్ కోటిరెడ్డి బాలిరెడ్డి తదితరులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

### ఆంజనేయ స్వామి ఆలయంలో భజన

**నల్లమాడ:** శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని మండలంలోని పెద్దకోట్లపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పూజారి నర్సిరెడ్డి స్వామి తెలిపారు. శుక్రవారం జెండా ఆవిష్కరణ, కలశస్థాపన, స్వాముల పట్టాభిషేకం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

### విద్యా సామగ్రి పంపిణీ

**తాడిమర్రి:** పిన్నదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 28 మంది పదో తరగతి విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన జూనియర్ కళాశాల అధ్యాపకుడు జి.వెంకట్రాముడు శుక్రవారం విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను అన్నమయ్య జిల్లా కంబళ్లపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి పరీక్షల్లో 450 మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి రూ.5 వేల నగదు బహుమతిని అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

### సజావుగా పంచాయతీ రూముల వేలం

**కొత్తచెరువు:** కొత్తచెరువులో శుక్రవారం సర్పంచ్ రాధ అధ్యక్షతన పంచాయతీ రూములకు వేలం పాట నిర్వహించారు. మొత్తం 49 రూములు ఉండగా.. 7 రూములు ఎస్సీలకు కేటాయించారు. మిగిలిన 42 రూములకు వేలం నిర్వహించగా.. రూ.6,43,000 పంచాయతీకు ఆదాయం సమకూరినట్లు ఈఓ గోపాల్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సిద్దారెడ్డి, ఉపసర్పంచ్ యుగంధర్, కార్యదర్శులు గోపాల్, నరేష్ పాల్గొన్నారు.

### అర్హులకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

**ఎన్పీకుంట:** 'నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు' కార్యక్రమంలో భాగంగా అర్హత ఉన్న ఏ ఒక్క లబ్ధిదారుడు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బంది, హౌసింగ్ అధికారులపై ఉందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వీఆర్ఓలు, హౌసింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పొజిషన్ సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల్లో చాలా మందికి అర్హత ఉన్నప్పటికీ అర్హత లేదంటూ ఆన్లైన్లో నమోదు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. పొజిషన్ సర్టిఫికెట్, ఇంటి స్థలం కోసం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటే క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించినప్పుడు చాలా మంది పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని కోరారని గుర్తు చేశారు. మండలంలోని ప్రతి సచివాలయాన్ని సందర్శిస్తామని, ఆ సమయంలో పొజిషన్, ఇంటి పట్టాల కోసం చేసుకున్న దరఖాస్తులు అన్ని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాము, బీసీ నేత బాలకృష్ణ నాయుడు, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీడీఓ ఆదినారాయణ, తహసీల్దార్ రవినాయక్, ఇన్చార్జ్ హౌసింగ్ ఏఈ చంద్రారెడ్డి, వర్క్ఇన్స్పెక్టర్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.